క్లుప్తంగా

ఆలోచన మంచిదైతే ఏదైనా సాధించొచ్చు



పూజా కార్యకర్మాల్లో పాల్గొన్న వేణుగోపాలనాయుడు

రేగిడి: పుట్టిన ప్రతి వ్యక్తికి సమాజానికి మంచి చేయాలన్న ఆలోచన ఉంటే ఏదైనా సాధించ వచ్చని హైకోర్టు న్యాయవాది మామిడి వేణు గోపాలనాయుడు అన్నారు. రేగిడి విశ్వసాయి మందిరంలో రుత్వికులు వేమకోటి ప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సంపాదనలో కొంతభాగాన్ని దైవ కార్యక్రమా లకు వినియోగించాలన్నారు. కార్యక్రమంలో ఆధ్యాత్మిక గురువు కిమిడి సత్యనారాయణనా యుడు, రుత్వికులు అంపోలు రామ్‌ప్రసాద్ శర్మ, వేమకోటి జానకీరామ్ శర్మ, హరీష్ తదిత రులు పాల్గొన్నారు.

తాగునీటి బోర్లకు మరమ్మతులు



లక్ష్మీపురంలో బోరుకు మరమ్మతులు చేయిస్తున్న సర్పంచ్ వెంకటేశ్వరరావు

రేగిడి: మండలంలో అన్ని గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటు న్నామని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ శ్రీచరణ్ అన్నారు. మండలంలో లక్ష్మీపురం, ఆడవరం, అక్కన్నఅగ్రహారం తదితర గ్రామాల్లో పాడైన తాగునీటి బోర్లకు బుధవారం మరమ్మతులు చేయించారు. ఆయా పంచాయతీల సర్పంచ్‌ల పర్యవేక్షణలో తాగునీటి బోర్లను బాగుచేయిం చారు.

వేణుగోపాలస్వామిని దర్శించుకున్న రాజేష్



రాజేష్‌కు వేణుగోపాలస్వామి ఆశీర్వచనాలు అందిస్తున్న అర్చకులు

రేగిడి: మండలంలో పనసలవలస గ్రామం లోని రాజా వేణుగోపాలస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ రాజాం నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ తలే రాజేష్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రాజేష్‌కు స్వామివారి ఆశీర్వచనాలను అందించారు. అం తకుముందు ఆయన మునకలవలస, బాలకవి వలస గ్రామాల్లో పర్యటించి పార్టీ నాయకులు, పలు సంఘాల ప్రతినిధులతో సమావేశమ య్యారు.


నేడు జీపీడీపీ ప్రణాళికపై శిక్షణ

బాడంగి: గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళి కలపై అవగాహన కల్పించేందుకు స్థానిక మం డల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించను న్నట్టు ఎంపీడీఓ ఆంజనేయులు తెలిపారు. గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పం చాయతీ కార్యదర్శులు విధిగా హాజరుకా వాలని కోరారు.

22న మండల సమావేశం

ఈ నెల 22న ఎంపీపీ భోగి గౌరి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వ హించనున్నట్టు ఎంపీడీఓ తెలిపారు. సమావే శానికి సభ్యులతో పాటు వివిధ శాఖల అధికా రులు వారి శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారంతో హాజరుకావాలని కోరారు.

ఆకట్టుకున్న కోలాటం



కోలాటంలో కళాకారులు

రేగిడి: రేగిడిలో వెలసిన దత్తపీఠంలో గ్రామా నికి చెందిన యువతతో పాటు భజన బృందం కోలాటాన్ని బుధవారం ప్రదర్శించారు. ఈ కోలాటం పలువురిని ఆకట్టుకుంది. రేగిడితో పాటు పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు అధి కసంఖ్యలో హాజరై కోలాటాన్ని తిలకించారు.

దన్నానపేటలో చోరీ

నెల్లిమర్ల రూరల్: మండలంలోని దన్నానపే టలో విద్యుత్ సామగ్రిని గుర్తు తెలియని దుం డగులు చోరీ చేశారు. గ్రామానికి మంచినీటిని సరఫరా చేసేందుకు పంపింగ్ ఆపరేటర్ అచ్చ ప్పుడు బుధవారం ఉదయం వెళ్లగా షెడ్డు తాళం విరగ్గొట్టడాన్ని గమనించి వెంటనే సర్పంచ్ గేదెల రామచిరంజీవి, పంచాయతీ కార్యదర్శి సంతోష్‌కు సమాచారం అందిం చాడు. దీంతో వారు సంఘటనా స్థలానికి వెళ్లి చూడగా.. మంచినీటిని సరఫరా చేసే ప్యానెల్ బోర్డుతో పాటు మరో నాలుగు విలువైన విద్యుత్ కటౌట్‌లు అపహరణకు గురైనట్లు గుర్తించారు. వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సర్పంచ్ ఫిర్యాదు చేశారు.

‘వైఎస్సార్ ఆసరా’ ముందస్తు సంబరాలు



రాజాం సిటీ: బొద్దాంలో మహిళా సంఘాల సభ్యులకు బొట్టు పెట్టి ఆసరాపై అవగాహన కల్పిస్తున్న వీవోఏ, ఓబీ తదితరులు

రాజాం/రాజాం సిటీ: మండలంలో అన్ని గ్రామాల్లో వైఎస్సార్ ఆసరా లబ్ధిదారులకు నాలుగో విడత నిధుల విడుదల, సద్వినియోగంపై అవ గాహన కల్పించాలని వైఎస్సార్ క్రాంతి పథం ఏపీ ఎ.చిరంజీవి అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 4508 సంఘాలకు గాను 2023–24 సంవత్సరానికి సం బంధించి సుమారు రూ.35 కోట్లు నిధులు మంజూ రైనట్లు చెప్పారు. ఈ నెల 23న సీఎం జగన్‌మోహ న్‌రెడ్డి బటన్ నొక్కి నిధులు విడుదల చేయనున్నట్లు చెప్పారు. ఆసరా నాలుగో విడత నిధుల విడుదల నేపథ్యంలో నియోజకవర్గంలో ముందస్తు కార్యక్ర మాలు చేపడుతున్నామన్నారు. ఈనెల 19, 20 తేదీల్లో గ్రామైఖ్య సంఘాల సమావేశం నిర్వహించ డంతో పాటు తీర్మాణాలు చేస్తారని, 21, 22 తేదీల్లో సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించి, ఈ నిధులు సద్వినియోగానికి సలహాలు, సూచనలు అందిస్తారని అన్నారు. మండలంలో శ్యాంపురం, నందబలగ, గురవాం, బొద్దాం తదితర గ్రామాల్లో మహిళలకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిం చారు.

రేగిడి: మండలంలో చిన్నశిర్లాం గ్రామంలో వైఎ స్సార్ ఆసరా నాలుగో విడత నగదు విడుదలపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా వైస్ ఎంపీపీ టంకాల అచ్చెన్నాయుడు మాట్లాడు తూ.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడిన మాట తప్పని నేత అని కొనియాడారు. ఇచ్చిన హామీ మేరకు నాలుగు విడతలుగా వైఎస్సార్ ఆసరా నగ దును లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేసి, ఆర్థిక చేయూతను అందించారని వివరించారు.



రాజాం: శ్యాంపురంలో అవగాహన కల్పిస్తున్న వైకేపీ సిబ్బంది, వీఓలు



రేగిడి: చిన్నశిర్లాంలో లబ్ధిదారుల వివరాలు వెల్లడిస్తున్న వైస్ ఎంపీపీ అచ్చెన్నాయుడు, సర్పంచ్ ఉమాపాపినాయుడు

అనంతరం నాలుగో విడత వివరాలతో కూడిన కరపత్రాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ టంకాల ఉమాపాపినాయుడు, ఏపీఎం గోవింద రావు, సీసీలు, సీఎఫ్‌లు, వీఓలు పాల్గొన్నారు.

జీవామృతంతో చీడపీడల నివారణ



జీవామృతం తయారీపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ప్రకృతి సేద్యం సిబ్బంది

రేగిడి: రైతులు సాగు చేస్తున్న వరి, మొక్కజొన్న, కూరగాయల పంటలకు చీడపీడల నివారణకు జీవా మృతం ఎంతో ఉపయోగపడుతుందని ప్రకృతి వ్యవసాయ విభాగం పీఆర్‌పీ రమాదేవి అన్నారు. మండలంలోని చాటాయవలస గ్రామంలో బుధ వారం రైతులకు జీవామృతం తయారీ విధానంపై ఐసీఆర్‌పీలతో అవగాహన కల్పించారు. ఒక ఎకరా నికి జీవామృతం పిచికారీ చేయాలంటే ఆవుపేడ 5 కిలోలు, పశువుల మూత్రం 5 లీటర్లు, ఇంగువ ద్రావణం 200 గ్రాములు ఐదు లీటర్ల నీటిలో కలిపి ఒక తొట్టెలో నాలుగు రోజులు నిల్వ చేయాలి. ఉద యం, సాయంత్రం కర్రతో సవ్యదిశలో కలపాలి. ఈ మిశ్రమానికి 150 గ్రాముల సున్నం కలపాలి. 200 గ్రాముల ఇంగువ ఒక రెండు లీటర్ల నీటిలో బాగా మరగబెట్టి దానిలో ముద్ద ఇంగువ వేసి చక్కగా కలిపి చల్లారిన తరువాత ఇంగువ ద్రావణాన్ని పేడ మూత్రం ద్రావణంలో కలపాలి. ఈ ద్రావణాన్ని గుడ్డలో వడకట్టాలి. ఈ ద్రావణానికి 200 లీటర్ల నీటిని కలిపి ఒక ఎకరా పొలానికి పిచికారీ చేయ వచ్చు. ఈ విధానాన్ని రైతులు తక్కువ ఖర్చుతో పం టలను చీడపీడల నుంచి కాపాడుకోవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయంతో మంచి ఆహారాన్ని పండిం చుకోవచ్చని వెల్లడించారు. కార్యక్రమంలో ఐసీఆ ర్‌పీలు పైల తవిటినాయుడు, గుండాల రవి, పాదిలాపు సురేష్, కూనుబిల్లి రమణ, రెడ్డి సింహా చలం తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

రాజాం సిటీ:

మండలంలోని మారెడుబాక గ్రామా నికి చెందిన ఆర్.ప్రవీణ్‌కుమార్ అదృశ్యంపై బుధవారం కేసు నమోదుచేసినట్లు సీఐ కె.రవి కుమార్ తెలిపారు. డిగ్రీ వరకు చదువుకున్న ప్రవీణ్‌కుమార్ ఇంటి వద్దనే ఉంటూ పోటీ పరీ క్షలకు సిద్ధమవుతున్నాడు. శ్రీకాకుళం ఆంధ్రా బ్యాంకులో ఉన్న తన అకౌంట్‌ను రాజాం బ్రాం చ్‌కి బదిలీ చేసేందుకు ఈ నెల 6న ఇంటి నుం చి వెళ్లాడు. అప్పటి నుంచి తిరిగి ఇంటికి రాకపో వడంతో కుటుంబీకులు ఆందోళన చెంది అన్ని చోట్ల వెతికారు. అయినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తు న్నట్లు సీఐ తెలిపారు.

108లో ప్రసవం



108 అంబులెన్స్‌లో పసిబిడ్డతో సిబ్బంది, బాలింత, బంధువులు

బొబ్బిలి: మండలంలోని పక్కి గ్రామానికి చెం దిన నిండు గర్భిణి వంగపండు సంధ్య 108 అం బులెన్స్‌లో పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. బుధవారం పురిటినొప్పులు రావడంతో కుటుం బ సభ్యులు 108కు సమాచారం ఇచ్చారు. అం బులెన్స్‌లో ఆమెను ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రసవించింది. వైద్యుడు శ్రీకాం త్ సూచనల మేరకు ఈఎంటీ ఆర్.శంకరరావు, పైలట్ యు.తిరుపతి ఆమెకు ప్రాథమిక వైద్య సేవలు అందించారు. అనంతరం తల్లి, బిడ్డను ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలందిం చారు. ప్రస్తుతం తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

బొబ్బిలి: పేకాట స్థావరంపై బుధవారం రాత్రి పోలీసులు దాడి చేసి 16 మందిపై కేసు నమోదు చేశారు. పట్టణంలోని కంచరవీధి ప్రాంతంలో తరచూ పేకాట శిబిరం నిర్వహిస్తు న్నట్లు అందిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి పేకాట శిబిరంపై దాడి చేసినట్లు ఎస్సై జి.లోవరాజు తెలిపారు. పేకాడుతున్న 16 మం దిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.2.14 లక్షలు నగదు, పేక ముక్కలు స్వా ధీనం చేసుకున్నట్లు చెప్పారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కబడ్డీ పోటీ విజేత పాగిరి

రాజాం/రాజాం సిటీ: పట్టణంలోని జీసీఎస్‌ఆర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న మండల స్థాయి ‘ఆడుదాం ఆంధ్రా’ క్రీడా పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. మహిళల కబడ్డీ ఫైనల్స్ పోటీలు పాగిరి, కొత్తవలస జట్ల మధ్య బుధవారం జరగగా.. పాగిరి జట్టు విజేతగా నిలిచి నియోజక వర్గ స్థాయి పోటీలకు ఎంపికై నట్లు మున్సిపల్ కమిషనర్ ఎంవీ నాగరాజు తెలిపారు. విజేతలను మున్సిపల్ కమిషనర్‌తో పాటు పీడీ అజయ్‌కు మార్, కోచ్ సాయి, తదితరులు అభినందించారు.



పాగిరి, కొత్తవలస జట్ల మధ్య హోరాహోరీగా సాగుతున్న పోటీ

నేటి నుంచి మండల స్థాయి క్రికెట్ మ్యాచ్‌లు

సంతకవిటి: ‘ఆడుదాం ఆంధ్ర’ మండల స్థాయి క్రీడా పోటీల్లో భాగంగా మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం నుంచి క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జి.వి.ర వికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు ఉదయం 9 గంటలకు మైదానానికి చేరుకోవాలని కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



వంగర: అప్పటి గురువులతో పూర్వ విద్యార్థులు

వంగర: మండలంలోని ఎం.సీతారంపురం జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో 1997–98 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం బుధవారం నిర్వహించారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా 25 ఏళ్ల తరువాత కలుసుకోవడంతో సం తోషం వ్యక్తం చేశారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుని, యోగక్షేమాలు అడిగి తెలుసుకు న్నారు. నాటి మధుర స్మృతులను గుర్తుచేసుకుం టూ రోజంతా సందడిగా గడిపారు. అప్పట్లో విద్యా బోధన చేసిన 20 మంది గురువులు, ఇతర సిబ్బం దికి ఘనంగా సత్కరించారు. బి.చంద్రమౌళి, పాట్నూరు మహేష్, సాదెం రమేష్, కాల రాము ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో 102 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రణాళికలతోనే గ్రామాల అభివృద్ధి

• ఎంపీపీ అప్పలనాయుడు

విజయనగరం రూరల్: పటిష్ట ప్రణాళికలతోనే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఎంపీపీ మామిడి అప్పలనాయుడు అన్నారు. విజయనగరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులకు 2024 – 25 సంవత్స రానికి సంబంధించి గ్రామ పంచాయతీ అభివృద్ధి – ప్రణాళికలపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం బుధ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి పట్టుగొమ్మలైన గ్రామ పం చాయతీల అభివృద్ధిలో గ్రామ అభివృద్ధి ప్రణాళికలే ముఖ్యమన్నారు. గ్రామ పంచాయతీ సాధారణ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులు, ఎన్‌ఆర్‌ఈజీ ఎస్, ఆరోగ్య నిధులు, వ్యవసాయ శాఖకు సంబం ధించిన నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రణాళికలు తయారు చేయాలన్నారు. పంచాయతీల అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాల మహి ళలు, పంచాయతీల్లో ఏర్పాటు చేసిన వివిధ కమిటీ లను భాగస్వాములు చేయాలని సూచించారు. రెం డు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గంటా వెంకటరావు, ఈఓపీఆర్‌డీ డి.తి రుపతినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రూ.323 కోట్లతో ఇంటింటా సంక్షేమం

• ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు



మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మణరావు

రామభద్రపురం: మండలంలోని 17 సచివాల యాల పరిధిలో ఈ నాగున్నరేళ్లలో డీబీటీ, నాన్ డీబీటీ రూపంలో 1,10,118 మంది లబ్ధిదారులకు సుమారు రూ.323.05 కోట్లతో ఇంటింటా సంక్షేమ ఫలాలు అందాయని ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ.. జగనన్న ప్రభుత్వం వచ్చాక పేదల ఇంట పథకాల పంట పండాయ న్నారు. అమ్మ ఒడి, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, రైతు భరోసా, పంటల బీమా, సున్నా వడ్డీ, మత్స్యకార భరోసా, పెన్షన్ కానుక, వైఎస్సార్ ఆసరా, చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, కళ్యాణమస్తు, ఆరోగ్య శ్రీ, వైఎస్సార్ బీమా, వాహన మిత్ర, తదితర సంక్షేమ పథకాల ద్వారా 84,695 మంది ఖాతాల్లో రూ.247.80 లక్షలు నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. అలాగే ఇం టి పట్టాలు, విద్యాకానుక, ట్యాబ్‌లు, జగనన్న తోడు, గోరుముద్ద, వైఎస్సార్ సంపూర్ణ పోషణ, తదితర పథకాల ద్వారా 25,423 మంది లబ్ధిదారు లకు రూ.75.25 కోట్లు నాన్ డీబీటీ రూపంలో అం దాయని వివరించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అర్హత ఉంటే పథకాలే గడపను వెతుక్కుంటూ వచ్చాయన్నారు. ఇందులో దళారుల దందా, అధి కారులు, సిబ్బంది చేతివాటం లేకుండా నేరుగా లబ్ధిదారులకే పథకాలు చేరాయన్నారు. సంక్షేమ పథకాలు పొందిన ప్రతి ఒక్కరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ చింతల సింహాచలంనాయుడు, పార్టీ మం డల ఉపాధ్యక్షుడు దర్రు పైడిరాజు, కనిమెరక అప్పారావు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత



రాజాం సిటీ: దత్తత కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న యువకులు

రాజాం సిటీ: మున్సిపాలిటీ పరిధిలో పొనుగుటివ లస గ్రామానికి చెందిన రెండు దత్తత కుటుంబా లకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అదే గ్రామానికి చెందిన యువత బుధవారం అంద జేశారు. గ్రామంలోని శివరామాంజనేయ యువ జన సంఘం సభ్యులు నెలవారీ కార్యక్రమాల్లో భాగంగా వీటిని అందజేసి తమ ఔదార్యం చాటు కున్నారు. సంఘం తరపున సేవా కార్యక్రమాలు విస్తృతం చేయనున్నామని పేర్కొన్నారు. కార్యక్ర మంలో జి.సత్యనారాయణ, ఆర్.శ్రీనివాసరావు, బి.భాస్కరరావు, ఎస్.చిన్నప్పలనాయుడు, జె.స న్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

రాజాం: మున్సిపాలిటీ పరిధి బుచ్చింపేట గ్రామం లో వైఎస్సార్‌సీపీ నాయకుడు పిట్టా జగదీష్ వంది మంది పేదలకు బుధవారం నూతన వస్త్రాలు పం పిణీ చేశారు. సంక్రాంతి పండగ సందర్భంగా మహి ళలు, పురుషులకు వేరువేరుగా కొత్త దుస్తులు పం పిణీ చేసినట్లు చెప్పారు.



రాజాం: పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న పిట్టా జగదీష్

గ్రామాభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలి



తెర్లాం: మాట్లాడుతున్న ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ

తెర్లాం: గ్రామ పంచాయతీలను అన్ని రంగాల్లో అభి వృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై రెండు రోజు లపాటు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమాలను బుధవారం ఆయన ప్రారంభించారు. గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు అవస రమైన ప్రణాళికలు సర్పంచ్‌ల ఆధ్వర్యంలో పం చాయతీ కార్యదర్శులు తయారు చేయాలన్నారు. గ్రామాలకు సంబంధించి 29 అంశాలపై పనులు, మౌలిక సదుపాయాల కల్పన, సామాజిక న్యాయం , ఆర్థిక అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచిం చారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, స్థానికీకరణ సాధించడానికి 9 అంశాలపై గ్రామాలను తీర్చిది ద్దాలని చెప్పారు. రెండు రోజులపాటు నిర్వహించే శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ నీలిమ, ఎంపీడీఓ కార్యాలయ ఏఓ డీవీ అప్పా రావు, ఎంఈఓ–2 పాపారావు, ఐసీడీఎస్ తెర్లాం, పెరుమాళి సెక్టార్ల సూపర్‌వైజర్ ఉషారాణి, మం డల ఇంజినీరింగ్ అధికారి ఆర్నిపల్లి రాజశేఖర్ తది తరులు పాల్గొన్నారు.

నేడు జీపీడీపీపై శిక్షణ

బొబ్బిలి: మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 18న ఉదయం 9 గంటలకు జీపీడీపీ(గ్రామపం చాయతీ అభివృద్ధి ప్రణాళికలు)పై శిక్షణా కార్య క్రమం ఉంటుందని ఎంపీడీఓ పి.రవికుమార్ బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచ్‌లు, ఎం పీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, సచి వాలయ డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. పైన పేర్కొన్నవారంతా శిక్షణా కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

తిరుగు ప్రయాణాలతో రద్దీ..

రామభద్రపురం: సంక్రాంతి పండుగకు స్వస్థలాలకు వెళ్లిన ప్రజలు తిరుగు ప్రయాణమవడంతో మండల కేంద్రంలో బుధవారం రద్దీ నెలకొంది. రామభద్ర పురం మండల కేంద్రం నాలుగు రాష్ట్రాల కూడలి కావడంతో ఎటు వైపు వెళ్లాలన్నా తప్పనిసరిగా ఈ కూడలి మీదుగా వెళ్లాల్సిందే. దీంతో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణతో పాటు దాని పరిసర ప్రాంత మంతా ప్రయాణికులతో కిటకిటలాడింది. బస్సులు, ఆటోల కోసం ఉన్నవారితో పాటు ఇతర వాహనాలతో ప్రయాణించే వారితో రద్దీ ఏర్పడింది.



ప్రయాణికులతో రద్దీగా ఉన్న రామభద్రపురం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణ

అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటాం



బాధితులతో మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

విజయనగరం: అయ్యన్నపేటలోని చెంచుల కాలనీలో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అండగా నిలి చారు. బుధవారం ఉదయం సంఘటనా స్థలానికి చేరుకుని అగ్ని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. తక్షణ సహాయం కింద బియ్యం, దుస్తులు, కొంత నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చెంచుల కాలనీలో ఆరు ఇళ్లు దగ్ధం కావడం విచారకరమన్నారు. బాధితులకు అవసరమైన సహాయం అందించడమే కాకుం డా పక్కా ఇళ్లు మంజూరయ్యే విధంగా కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ డివిజన్ ఇన్‌చార్జ్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.